10.01.2023

పోలీస్ కమిషనర్ కార్యాలయం, ఖమ్మం ...

- **రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురు నిందుతులు అరెస్ట్**
- ముదిగొండ మండలం వల్లబి గ్రామములో బంగారం షాప్ లో చోరీ కేసులో మరియు ఖానపురం హవేలి పోలీసు స్టేషన్ పరిదిలో నిందుతులను అదుపులోకి తీసుకున్న సీసీఎస్, ఖానపురం హవేలి, ముదిగొండ పోలీసులు..
- ముదిగొండ మండలం వల్లబి గ్రామములో బంగారం షాప్ లో చోరీ కేసులో నిందుతుల నుండి (10) లక్షల విలువ చేసే బంగారం ,వెండి, చోరిసొత్తు రికవరీ,
- ఖానపురం హవేలి పోలీసు స్టేషన్ కేసులో నిందుతుల నుండి (6) లక్షల విలువ చేసే బంగారం, వెండి, చోరిసొత్తు రికవరీ
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్ వారియర్..
- ఈరోజు ఉదయం సుమారు 0700 గంటలకు సీసీఎస్, ముదిగొండ పోలీసులు వి .వి పాలెం వందనం క్రాస్ రోడ్ దగ్గర వాహనాలు తనిఖీ చేయు చుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా వారిని అదుపులోనికి తీసుకొని విచారించినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీస్ కమిషనర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితులతో పాటు వారి వద్ద స్వాధీనం చేసుకున్న ఆభరణాలు, నగదు వివరాలు వెల్లడించారు.
- నిందుతులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో న్యూ గొల్లగూడెం గ్రామానికి చెందిన 1) వరికుప్పల వెంకటేష్, కారుకొండ రామవరం గ్రామము, లక్ష్మీదేవిపల్లి మండలం చెందిన (2) నారసాని రమేశ్, లను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడిన నిందుతులు ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నేర ప్రవృత్తి ఎంచుకొని ముదిగొండ మండలం వల్లబి బంగారం షాప్ లో దొంగతనానికి పాల్పడినట్లు పేర్కొన్నారు.

<u>స్వాధీనం చేసుకున్న చోరీసొత్తు</u>

- నిందుతుల నుంచి (23) గ్రాముల బంగారు నగలు, (12) కె.జి ల వెండి వస్తువులు మొత్తం బంగారు, వెండి విలువ సుమారు రూ (10) లక్షల వరకు ఉంటుందన్నారు. బంగారం వెండి నగలను రికవరీ చేసినట్లు తెలిపారు.

**<u>మరో నిందుతుడు</u>**

- **ఈరోజు ఉదయం 0700 గంటల సమయంలో ఖమ్మం CCS, మరియు ఖానపురం హవేలి పోలీసు స్టేషన్ పోలీసులు శ్రీ శ్రీ సర్కిల్ వద్ద నిర్వహిస్తున్న వాహనల తనిఖీలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించినట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు.**
- నిందుతుడు బగత్ సింగ్ నగర్, చింతల్, కుత్బుల్లాపూర్ మండలం రంగారెడ్డి జిల్లా కు చెందిన మనిగండ్ల విజయ్ కుమార్ @ చిన్న ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జల్సాలకు అలవాటు పడిన నిందుతుడు ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నేర ప్రవృత్తి ఎంచుకొని గతములో కూడా జీడిమెట్ల, బాలానగర్, సత్తుపల్లి, కొత్తగూడెం, జడ్చర్ల, భువనిగిరి ఏరియాలలో దొంగతనములు చేసినాడు అదే విదముగా ఖానాపురం హవేలి ఒక ఇంటిలో దొంగతనం చేసినాను అని చెప్పినాడు.

<u>స్వాధీనం చేసుకున్న చోరీసొత్తు</u>

- నిందుతుని నుండి (97) గ్రాముల బంగారు నగలు, (724) గ్రాముల వెండి వస్తువులు మొత్తం బంగారు, వెండి విలువ సుమారు రూ 6 లక్షల వరకు ఉంటుందన్నారు. బంగారం వెండి నగలను రికవరీ చేసినట్లు తెలిపారు.
- పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆదేశాల మేరకు నిందుతులను పట్టుకొని,చోరీ సోత్తు స్వాధీనం చేసుకున్న ఖమ్మం CCS, ACP టి. రవి, ACP ఖమ్మం టౌన్ ఆంజనేయులు, ACP ఖమ్మం రూరల్ బస్వారెడ్డి, CCS CI N. మల్లయ్య స్వామి, P. నవీన్, ఖమ్మం రూరల్ సిఐ శ్రీనివాస రావు, ఖానాపురం హవేలి ఎస్.హెచ్.ఓ రామకృష్ణ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.